## 4

*రూపాంతరపు జీవితం*

*క్రీస్తుతో ఏకమై జీవించునదైయుంది*

# క్రీస్తుతో సంబంధం

## (యోహాను 15:1-11)

"ఫ్రెంచ్ సంబంధాన్ని" గూర్చి నీవు వినియుంటావు. అయితే యోహాను 15:1–11 "కీస్తు సంబంధమును" గూర్చినదై యుంది. ద్రాక్షావల్లి తీగెలనుగూర్చి మాట్లాడి నప్పుడు, మనం క్రీస్తుతో అతుకబడియున్నట్టు ఆయన నొక్కి చెప్పారు. మనకు సందేశం కావాలి.

క్రీస్తుతో మనకున్న సంబంధాన్ని గూర్చి నొక్తి చెప్పడంలో సంఘం తప్పిపోవచ్చు. పలు సంవత్సరాలకు ముందు James O. Baird యిలా రాశాడు:

> క్రీస్తు అను వ్యక్తికి సంఘం మిక్కిలిగొప్ప సమర్పణతోనైనా ఉండాలి లేదా లౌకికమైనదియు ఆత్మసంబంధమైనదియునై అలక్ష్యతలో పెంపారునదై యుంటుందని నాకు తోస్తుంది. క్రీస్తు కేంద్రస్థానంలో ఉంటేనే బైబిలు తెలియజేసే క్రైస్తవ జీవితానికి సంబంధించిన సూత్రాలను దీర్ఘంగా నిలుపుకొనునట్లు శక్తివంతమైన స్పందన ఉంటుంది. రక్షకునితో వ్యక్తిగత బాంధవ్యం యొక్క మాటల్లో క్రైస్తవ జీవితం జీవించుతున్నట్టు తొలిగా నిర్వచింపబడింది. అప్పుడే నిజంగా పాపాన్ని ద్వేషించ డానికిని, క్రైస్తవ సమర్పణకును త్యాగానికిని సామర్థ్యం కలిగించే ఆత్మసంబంధమైన చురుకుతనం ఉంటుంది.

1951లో Rue Porter యిలా రాశాడు:

> ... సువార్తికులమైన మనము సువార్త యొక్క క్రీస్తుమీద గాక, క్రీస్తు సువార్తమీద ఎక్కువగా నొక్కి పలుకుతున్నాం ... . దేవుని సత్యమంతయు క్రీస్తులోను మరియు (ఆయన) పైనను కేంద్రీకరించబడింది. క్రీస్తును గుర్తించడానికి సత్యం యొక్క పని అవసరమనేది నిశ్చయం; కాని క్రీస్తు జీవితము ఆయన శీలము ఏ సువార్త ద్వారా రిపోర్టుచేయబడితే మనమెరిగామో ఆ సువార్తయు నిశ్చయముగా గొప్ప అవసరతయైయున్నది.[1]

మన భక్తి కేవలం సిద్ధాంతం మాత్రమే కాదు – సరిగదా. అది కేవలం మేలుచేయ డమో లేక యితరులకు సహాయపడడమో కాదు. అంతేకాదు, సంఘ కూడిక స్థలంలో జరిగే ఆచారకర్మకాండయే కాదు కూడా. మన భక్తి దేవుని ఆనందింపచేయాలంటే, మన ప్రభువుతో అది సన్నిహిత సంబంధంతో ముడివేయబడాలి; క్రీస్తు కేంద్రస్థానమైయుండి, ఆదియు అంతమును, కర్తయు కొనసాగించువాడునైయున్నాడు. క్రీస్తు మన జీవితాల్లో

ఉన్న ఎరుకతో ఆయనకు సన్నిహితంగా మనం జీవించకపోయినట్టయితే, అప్పుడు, మన భక్తి ఎలాటిదైయుండాలో ఆలాటిదైయుండదు.

క్రీస్తుకు సన్నిహితంగా ఉండుటకు సహాయపడడానికి గాను, క్రీస్తు సంబంధాన్ని గూర్చి ఉపదేశించే యోహాను 15:1–11ను ఆలోచించుదాం.

## ప్రతి క్రైస్తవునికి, క్రీస్తుకు మధ్య సన్నిహిత సంబంధం

క్రైస్తవునికి క్రీస్తు ఎంత సన్నిహితంగా ఉన్నారు? ద్రాక్షాతీగె నిజ ద్రాక్షావల్లికి ఎంత సన్నిహితంగా ఉందో అంత సన్నిహితంగా! యేసు యిలా చెప్పనారంభించారు: "నేను నిజమైన ద్రాక్షావల్లి, నా తండ్రి వ్యవసాయకుడు" (యోహాను 15:1). తరువాత ఆయన, "ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు" అని అన్నారు (యోహాను 15:5). ద్రాక్షావల్లిని గూర్చి ఆలోచించు; తీగెలు ద్రాక్షావల్లికి ఎంత సమీపంగా ఉన్నాయి? వాటి మధ్య [తారతమ్యమును] వేరుచేయుట కష్టం అన్నంత సన్నిహితంగా ఉన్నాయి. అంత సన్నిహితంగా క్రీస్తు క్రైస్తవులతో అతుకబడియున్నారు!

ఈ దగ్గర సంబంధాన్ని క్రొత్త నిబంధన అనేక చోట్ల నొక్కి చెప్పుతుంది. మనము క్రైస్తవులమైనప్పుడు "క్రీస్తుయేసులోనికి మనం బాప్తిస్మం పొందాం; మరియు బాప్తిస్మమందు ఆయనతోకూడ పాతిపెట్టబడినవారై క్రీస్తు ఏలాగు మృతులలోనుండి లేపబడెనో ... ఆలాగే ... మనమును నూతన జీవము పొంది నడుచుకొనునట్లు" (రోమా 6:3–5) ఆయతోకూడ లేపబడితిమి. మనం "క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినప్పుడు," మనం "క్రీస్తును ధరించుకున్నామని" కూడా పౌలు చెప్పాడు (గలతీయులకు 3:27). క్రైస్తవులుగా మనమిలా చెప్పవచ్చు:

> ఇకను జీవించునది నేను కాదు క్రీస్తే నాయందు జీవించుచున్నాడు (గలతీయులకు 2:20).
>
> నామట్టుకైతే బ్రదుకుట క్రీస్తే (ఫిలిప్పీయులకు 1:21).
>
> మనము బ్రదికినను ప్రభువు కోసరమే బ్రదుకుచున్నాము; మనము చనిపోయినను ప్రభువుకోసరమే చనిపోవుచున్నాము. కాబట్టి మనము బ్రదికినను చనిపోయినను ప్రభువువారమైయున్నాము (రోమా 14:8).
>
> ... [మన] జీవము క్రీస్తుతోకూడ దేవునియందు దాచబడియున్నది (కొలస్సయులకు 3:3).
>
> ... [మన] యందున్ను క్రీస్తు మహిమ నిరీక్షణయై యున్నాడు ... (కొలస్సయులకు 1:27).

ఈ సన్నిహిత సంబంధం వ్యక్తిగతమయ్యిందన్న వాస్తవాన్ని కూడా మనం అభినందించవలసియుంటుంది. *ప్రతి క్రైస్తవుడు ఒక తీగె!* యోహాను 15:6లో యేసు

ఏమంటున్నారో చూడు: "ఎవడైనను నాయందు నిలిచియుండనియెడల వారు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును." "ఎవడైనను" "... తీగెవలె" బయట పారవేయ బడును. ప్రతి ఒక్కడు ఒక తీగెయైయున్నాడు. అందువలన తీగెలు అనేవారు వ్యక్తులు, సంఘాలు కావు. నీవు ఏ సంఘం సభ్యుడవని ఒక వ్యక్తి అడిగాడు. "The church" అని బదులిచ్చాడు. ప్రశ్నించిన వాడు ఆశ్చర్యపోయి యిలా అడిగాడు: "అయితే ఏ సంఘము?" "కేవలం సంఘమే." "లేదు, లేదు, సర్వాత్రిక సంఘంలో నీవు సభ్యుడవని నాకు తెలుసు, అయితే ఏ శాఖలోని సంఘ సభ్యుడవు?" అప్పుడు "నేను ఏ శాఖాలోని సభ్యుడనుకాను; నాకు నేనే తీగెను [శాఖను]!" అది సరిగ్గా రైటు! ప్రతి క్రైస్తవుడు తనకు తానుగా [శాఖ – కొమ్మ] తీగెయైయున్నాడు!

కేవలం ఆ సంఘమే ఈ ఉద్దేశానికి అభ్యాస సంబంధమైన సంగతులు గుప్తమైయున్నాయి. అంటే క్రీస్తుతో నీకున్న సంబంధం మరి ఎవరి మీదను ఆధార పడునది కాదు; మనం సంఘముగా గాక, వ్యక్తులుగానే క్రీస్తుతో కలుపబడియున్నాం. నియమించబడిన ప్రీస్ట్ ద్వారా క్రీస్తునొద్దకు వెళ్లవలసిన అవసరం లేదు, లేదా ఏదోయొక సెయింట్లి మధ్యవర్తి ద్వారా పోనవసరం లేదు. క్రీస్తును సంధించడానికి ఎలా ప్రీచర్‌తో సత్‌సంబంధాలు కలిగియుండనవసరం లేదు. క్రీస్తునందు నీకుండే సంబంధం నామీదగాని, పెద్దలమీదగాని, మరి యింకెవనిమీద ఆధారపడియుండదు. అది కేవలం నీ మీదనే ఆధారపడియుంటుంది.

## అంతటి సన్నిహిత సంబంధాన్ని క్రీస్తుతో మనం నిలుపుకొంటూ ఉండాలి

క్రీస్తుతో మనకున్న సన్నిహిత సంబంధం తెంచబడే అవకాశమున్నట్టు లేఖనం తేటగా అంటుంది: "ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును" (యోహాను 15:6). అందువలన ఈ సంబంధం నిలుపుకొనడం మనమీదనే ఆధారపడియుంది. తనయందు నిలిచియుండడం అవసరమని యేసు మాటిమాటికి చెప్పారు:

> నాయందు నిలిచియుండుడి ... (యోహాను 15:4).
>
> ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుండునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు (యోహాను 15:5).
>
> ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును ... (యోహాను 15:6).

> నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును (యోహాను 15:7).

> ... మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచియుందురు (యోహాను 15:10).

క్రీస్తునందు నిలిచియుండుడి! అది ఆజ్ఞ! క్రీస్తుకు మనం దగ్గరగా ఉండడమో లేకుండడమో అనేది క్రీస్తుమీదకాదు, మనమీదనే ఆధారపడియుంటుందని యిది మనకు తెలుపుతుంది! అంత ఎక్కువ ఆత్మసంబంధులముగా మనం ఫీల్‌కాకపోయినా, క్రీస్తుకు మనం దూరంగా ఉన్నట్టు ఫీలైతే, అలాగు ఉండాలని క్రీస్తు కోరుకున్నది కాదని మనం ఎరుగవచ్చు! అది క్రీస్తునందు మనం నిలిచి ఆయనలో ఉండ తప్పిపోయినందుననే అలా జరిగింది.

నీ ప్రభువుతో నీవు దగ్గర సంబంధాన్ని ఎలా నిలుపుకోగలవు? పలు మార్గాలను సూచించవచ్చు.

*క్రీస్తును గూర్చి* చదువు, నీవు చదివిన దానిని ధ్యానించు. సువార్తలు మానక క్రమంగా చదువు, క్రీస్తును ఎక్కువగా ప్రేమించ నేర్చుకుంటావు.

సంఘ ఆరాధనా కార్యక్రమాల్లోను నీ సొంత డివోషన్‌లోను క్రీస్తును *స్తుతించు.* పూజించడానికి స్తుతి బయటికి వ్యక్తపరచునదై యుంటుంది. మనం ఎక్కువ మక్కువతో ఎవరిని పూజిస్తామో వారివంటివారమయ్యే వీలుంటుంది.

*క్రీస్తును గూర్చి ఎక్కడ నీవు నేర్చుకుంటావో ఆ కార్యక్రమాలకు హాజరవ్వు* – ఆదివారపు బైబిలు తరగతులు, ఆదివారపు ఉదయ ఆరాధనా కార్యక్రమం, ఆదివారం సాయంత్రం మరియు బుధవారం సాయంత్రపు కార్యక్రమాలు – క్రీస్తుకు సమీపంగా మరి సమీపంగా రాగోరువాడు క్రీస్తు ప్రకటింపబడే ఆయన వాక్యం నేర్పింపబడే వాటికి తన్ను గైరు హాజరు చేసికొంటూ ఉంటాడో నేను ఊహించలేకపోతున్నాను.

*క్రీస్తును పోలి ఉండ ప్రయత్నించే వారితో కలిసియుండు,* వారి మాదిరిని నీమీద రుద్దుకో. క్రీస్తు మార్గానికి భిన్నంగా జీవించేవారితో నీవు ఎక్కువ సమయాన్ని గడిపినట్టయితే, వారి మాదిరిని నీవు అనుసరించేలా వాలిపోతావు. "దుష్ట సాంగత్యము మంచి నడవడిని చెరుపును" అనేది యింకను సత్యమైయుంది (1 కొరింథీయులకు 15:33).

*నీ జీవితాన్ని క్రీస్తు మాదిరిలో మల్చుకొనడానికి స్పృహతో జరిగించుకో.* ఆయన అడుగుజాడలలో నడుచుకో చూడు (1 పేతురు 2:21). "ఆయన అడుగు జాడలలో" అనే Charles Sheldon రచనలోని ప్రజలవలె, "యేసు ఏమి చేస్తారు?" అని అడగకుండ, నీవెన్నడు ఏదియు చేయకుండడానికి తీర్మానించుకో.

*క్రీస్తును గూర్చి ఆలోచించు,* విజయవంతులుగా ఎలాగుండాలో యితరులకు నేర్పించేవారు ఈ పాయింటు చెప్తుతారు. "రోజంతా నీవు దేన్ని గూర్చి ఆలోచిస్తావో నీవు అదే ఔతావు" అని. మనం క్రీస్తువలె మార్పుచెందుకొంటూ, ఆయనకు సన్నిహితంగా ఉన్నట్టయితే, ఆయనను గూర్చి దినమెలా ఆలోచించవలసిన వారమైయుంటాం!

దీనికి తోడు, ఈ లేఖన భాగము ప్రత్యేకించి రెండు విషయాలు కావాలని కోరుతుంది:

మొదటిది, మనం క్రీస్తు మాటలయందు నిలిచియుండాలని కోరుతుంది. క్రీస్తు మాటలవలన ఆరంభంలో మనం శుద్ధీకరింపబడ్డాం: "నేను మీతో చెప్పిన మాటనుబట్టి మీరిప్పుడు పవిత్రులైయున్నారు" (యోహాను 15:3). మనం క్రీస్తుకు సమీపంగా ఉండడాన్ని గూర్చి చింతించకముందు, మనం ఆయనతో సంబంధం కలిగియుండ డాన్ని గూర్చి ఆలోచించాలి. మనము ఫలములు ఫలియించకముందు, మనం జీవాన్ని అనుభవించినవారమై యుండాలి. క్రీస్తునందలి విశ్వాసము విధేయతవలన ఆయనతో సంబంధం కలిగియుంటాం – ఆయనయందు నమ్మికయుంచి, మన పాపములనుండి మరలి, ఆయన నామము ఒప్పుకొంటూ, ఆయనలోనికి బాప్తిస్మం పొందుటవలన ఈ పని పూర్తియౌతుంది. ఆయన మాట [వాక్యము] ద్వారా ఆయనతో ఐక్యము గలవారమగుట మాత్రమే కాదు, ఆయన వాక్యమందు నిలిచియుండడం వలన ఆయనయందు మనం ఉండిపోతాం. లేదా క్రీస్తు వాక్యము మనలో నిలిచియుండ నియ్యడంవలన. యేసు యిలా అన్నారు: *"నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల, మీకేది యిష్టమో అడుగుడి, అది మీకనుగ్రహించబడును"* (యోహాను 15:7; నొక్కి చెప్పింది నాది). దేవుని వాక్యమును గ్రహించి దానికి లోబడడానికి వేరుగా క్రీస్తుతో నిజమైన ఏకత్వం లేదు. నిజ ఆత్మసంబంధమైన స్థితియు లేదు.

రెండవది, మరియు దగ్గర సంబంధం కలిగినది, క్రీస్తు ఆజ్ఞలు గైకొనవలసినదిగా కోరుతుంది: "నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచియుందురు" (యోహాను 15:10). నీవు క్రీస్తుకు సన్నిహితుడవుగా నిలువగోరితే, యేసు ఏమి చెప్పారో దాన్ని జరిగించడం పరిపూర్ణంగా అవసరం.

తమ మతమునందు ఆసక్తిపరులైన కొందరిని మనమందరం ఎరుగుదుము. వారు క్రీస్తుకు దగ్గరగా ఉన్నట్టు ఫీలౌతారు, వారు మత రక్షణునుబట్టి క్రమముగా "సాక్ష్యమిస్తారు." వారి ఆసక్తిని, ఉత్సాహాన్ని మనం అభినందిస్తాం, ఆయన ఆజ్ఞలు గైకొనుటవలన వారు నిజంగా ప్రభువునకు లోబడ్డారా? అని మనం ఆశ్చర్యపోతాం. వారు మత్తయి 7:21–23లో చెప్పబడిన ప్రజలను పోలి యుంటారు:

> ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి – ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములను చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు– నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పోండని వారితో చెప్పుదును.

క్రీస్తుతో సన్నిహితంగా నిలవడంలో మనకున్న ఉద్దేశమేమి? వాస్తవంగా మనం

క్రీస్తుకు సన్నిహితంగా ఉండాలి. ఎందుకంటె, ఆయనతో లింకులేకున్నందువలన కలిగే ఫలితాలను బట్టి, మనమాయనయందు నిలిచియుండనట్టయితే: (1) మనం ఫలములు ఫలించలేం: "తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనేగాని తనంతట తానే యేలాగు ఫలించదో, ఆలాగే నాయందు నిలిచియుంటేనే కాని మీరును ఫలింపరు" (యోహాను 15:4). (2) మనం దేనిని సాధించలేం: "నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" (యోహాను 15:5). (3) మనం నరికివేయబడతాం: "ఎవడైనను నాయందు నిలిచియుండనియెడల వాడు తీగెవలె బయటపారవేయబడి ..." (యోహాను 15:6).

## క్రీస్తుతో మన దగ్గర సంబంధం యొక్క ఉద్దేశం

మనం క్రీస్తుకు ఎందుకు దగ్గరగా ఉన్నాం? మనం దగ్గరగా ఉన్నా మన ఆత్మ సంబంధమైన స్థితినిబట్టి డంబంగా చెప్పుకొనడానికా? ఆ బాంధవ్యంలో ఆనందంతో కేరింతలు కొడుతూ దాన్ని పంచుకునే ఉద్దేశమే లేకుంటుందా? లేదు. ప్రభువుతో మనకున్న సంబంధం యొక్క ఉద్దేశం ఫలములు ఫలించుటయేనని ఈ లేఖన భాగం తేటపరచుతోంది! ద్రాక్షావల్లిలో తీగగా ఉండడంలోని పాయింటేమి? ద్రాక్షలు కాయడమే! ప్రతిచెట్టుకు కొమ్మయైయుండడం పత్తిని పండించడం ఎలాగో, మామిడిచెట్టుకు కొమ్మయైయుండడం మామిడికాయలు కాయడం ఎలాగో – అలాగే యిది. మనము ఫలములు ఫలించనట్టయితే, మన ఉద్దేశాన్ని మనం నెరవేర్చినవారము కాము.

లేఖనం ఉద్దేశించినదానికంటె యిది ఎక్కువగా చెప్పడమైయుండవచ్చు; కాని లోకంలోని ద్రాక్షా చెట్టుకును దాని తీగెలకును సహజంగా యిచ్చిపుచ్చుకునే సంబంధముంటుందని గమనించడం ఆసక్తికరంగా ఉంటుంది. దాక్షావల్లి తీగెలను భరించి, పోషణ యిస్తుంది – నీరు, పోషక పదార్థాలనిస్తుంది – కాని ద్రాక్షావల్లి తనకుతానే ఫలములను ఫలించదు. ఆ చెట్టు యొక్క ఉద్దేశాన్ని మనం ఆలోచించినట్టయితే, తీగెలు లేకుండ అది దాని ఉద్దేశాన్ని సఫలం చేసికోలేదు. ఆత్మసంబంధమైన ద్రాక్షావల్లి తీగె ఆ విషయంలో కూడా అంతే: (1) ద్రాక్షావల్లి భరించుతూ ఉంటుంది (2) కాని మనం లేకుండ లోకంలో తాను జరిగించగోరినదంతా ప్రభువైన యేసు స్వయంగా జరిగించలేడు. ఉదాహరణకు, నశించినదానిని వెదకిరక్షించడానికి ఆయన ఈ లోకంలోనికి వచ్చారు; కాని నశించినవారిని మన సహకారం లేకుండ, మనం సువార్తను ప్రకటించకుండ, ఆయన రక్షించలేరు.

ఫలములు ఫలియించడం మన బాధ్యతయైయున్నందున, మనం ఏమి ఫలించాలి? అని మనం మనలను అడుగుకోవాలి. దీనికి పలు సాధ్యమయ్యే జవాబులున్నాయి. "ఆత్మ ఫలము" (గలతీయులకు 5:22, 23), "వెలుగు ఫలము" (ఎఫెసీయులకు 5:9), "నీతి ఫలము" (ఫిలిప్పీయులకు 1:11; యాకోబు 3:18) లను గూర్చి క్రొత్త నిబంధన మాట్లాడుతోంది.

యోహాను 15కు మరొక వ్యాఖ్యానమేమంటే: మనకులాంటి మరొకరిని ఫలించాలని. క్రీస్తుకొరకు ఫలించడం యితరులను మార్చడమనే యితర లేఖన భాగాలతో యిది జతకూడుతోంది (రోమా 1:13; ఫిలిప్పీయులకు 1:22; 4:17లను

చూడు). ఒకరినైనా క్రీస్తులోనికి నడిపించకపోతే, తీగెవలె బయట పారవేయబడి అగ్నిలో వేయబడుననే (యోహాను 15:6) లీగలిష్టిక్ విధానంలో ఈ లేఖన భాగాన్ని తప్పకుండ మనం వర్తింపచేయం. అయినప్పటికి, మనకు అవకాశం లభించినకొలది మన సామర్థ్యం మేరకు యితరులను క్రీస్తునొద్దకు నడిపించడానికి మనం కృషిచేయాలి. కేవలం "మంచివారంగా" ఉండడాన్ని మాత్రమే ప్రభువు మనయొద్దనుండి కోరడం లేదు. మనం "మంచిగా" ఉండవచ్చు. మనం "మంచిగా ఉండాలి కూడా." కాని, అది దేనికిని పనికిరానిదిగా ఉండకూడదు. మనం క్రీస్తునందు నిలిచియుండినదానికి ఫలితం గుర్తింపదగినదైయుండాలి.

అయితే మనం కొద్దిగా ఫలించాలని మాత్రమే ప్రభువు కోరలేదని మనం గుర్తించాలి: (1) *ఫలాలు లేవు:* "నాలో ఫలించని ప్రతి తీగెను ఆయన తీసిపారవేయును" (వచనం 2). (2) *ఫలము:* "ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలించవలెనని దానిలోని పనికి రాని తీగెలను ఆయన తీసిపారవేయును" (2 వచనం). (3) *ఎక్కువ ఫలము:* "ఎక్కువగా ఫలించాలని" (2 వచనం). (4) *బహుగా ఫలించడం:* "ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును" (5 వచనం); "మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు" (8 వచనం). ఈ లెక్కలో నీవు ఎక్కడున్నావు? "నాల్గవ దశకు" మనం చేరుకునేవరకు మన సామర్థ్యం మేరకు మనం చేయకున్నట్టయితే ప్రభువు నిజంగా తృప్తిపడరు.

బహుగా ఫలించేలా ప్రభువు ఎలా మనకు సామర్థ్యం కలిగిస్తారు? "ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును" అని యోహాను 15:2 అంటుంది! అది బాధాకరమైయుండవచ్చు! నీ జీవితంలో సంభవించినవికొన్ని, నీవు ఎక్కువగా ఫలించునట్లు దేవుడు జరిగించిన దిద్దుటయైయుండవచ్చు. నష్టాలు, వ్యాధులు, నిరాశలు వగైరాలు యిందులో చేర్చబడియుండవచ్చు. ఎక్కువ ఫలములు ఫలించడానికి సహాయపడడంలో యిది దేవుని మార్గం.

## క్రీస్తుతో మనకున్న దగ్గర సంబంధానికి ఫలితం

మనం క్రీస్తునందు నిలిచియున్నట్టయితే, ఫలితమేమైయుంటుంది? (1) మనం బహుగా ఫలిస్తామని యేసు అన్నారు (యోహాను 15:5) (2) మనము అడుగుదానిని పొందుతాం: "నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి; అది మీకు అనుగ్రహింపబడును" (యోహాను 15:7). (3) దేవుడు మహిమపరచబడతాడు: "మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు" (యోహాను 15:8). (4) మనము క్రీస్తు ప్రేమయందు నిలిచియుందుము (యోహాను 15:10). క్రీస్తు అందరిని ప్రేమిస్తారు. కాని ఆయన ఆజ్ఞలు గైకొనువారై, ఎడతెగక ఆయనతో సన్నిహితంగా నిలిచియుండువారు ఆయన ప్రేమవలన మేలు పొందుతారు. (5) మన సంతోషము సంపూర్ణమైయుంటుంది. ఈ ఆలోచనను ప్రభువైన యేసు యిలా అంటూ

ముగిస్తున్నారు: “మీయందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను” (యోహాను 15:11). మనం సంతోషంగా ఉండాలని యేసు కోరుతున్నారు. మనం ఎలా సంతోషంగా ఉండగలం? క్రీస్తుతో మనకు గల సంబంధంలో నిలిచియుండడంవలన! మనం క్రీస్తుతో సన్నిహితంగా ఉన్నట్టయితే, ఫలభరితంగా ఉంటాం, మనం అడిగినదాన్ని పొందుతాం, దేవుని మహిమపరచుతాం, క్రీస్తు ప్రేమలో నిలిచియుంటాం మనం సంతోషంగా ఉంటాం! ఆత్మసంబంధంగా మనం అణగారియుండవచ్చు ఎందుకంటె క్రీస్తుతో ఉండవలసిన మన సన్నిహిత సంబంధాన్ని నిలుపుకొనడంలో తప్పిపోయినందువలన.

## ముగింపు

క్రీస్తుకు సన్నిహితంగా నిలిచియుండడం చావు బ్రతుకులకు సంబంధించింది. గుండె లేకుండ మనం బ్రతుకగలమా? మోటార్ లేకుండ కారు నడువగలదా? తనకు పోషణనందించు ద్రాక్షావల్లితో సంబంధంలేకుండ తీగె జీవించగలదా? క్రీస్తుతో సంబంధం లేకుండ క్రైస్తవుడు సజీవుడై యుండలేడు. మన శక్తికి ఆయన మూలమైయున్నారు, ఆయన మనలను బలపరచువారు, ఆత్మ సంబంధమైన ఉనికిని అవసరమైన మూల పదార్థం; మన జీవితానికి ఆదియు గమ్యమునైయున్నారు, ఆయన మన హృదయమైయున్నారు. క్రీస్తుకు సన్నిహితంగా నిలిచియుండు, సంబంధం తెంచుకొనకు!

చిన్న కొలనులో పడవ మీద నిలిచి చేపలుపట్టుతున్న పది, మరియు ఆరు ఏండ్ల ప్రాయంలో ఉన్న యిద్దరు సహోదరులను ఊహించు. ఆరేండ్లవాడు చేపను పట్టాడు, ఆ ఉల్లాసంలో అతడు గంతువేశాడు, దానితో ఆ పడవ బోర్లపడింది. వానికి ఈత సరిగా రాదు. అయితే ఆ బోర్లపడిన పడవను గట్టిగా పట్టుకొనడానికి ప్రయత్నించాడు. పదేండ్ల వాడు కూడా ఆ పడవనే పట్టుకొనియున్నాడు. వారు యిప్పుడు ఏమి చేయబోతారు దగ్గరలో సహాయమేది కానరాలేదు. పెద్దవాడు మంచి ఈతగాడు, ఒడ్డు కేవలం ఒక వంద అడుగుల దూరంలోనే ఉంది. అయితే తన తమ్ముని ఒడ్డుకు చేర్చగలిగినంత సమర్థుడు ఏమీ కాడు. చివరిగా, తాను ఒడ్డునకు ఈదుకొంటూపోయి సహాయమేదైనా పొందాలని తీర్మానించుకొన్నాడు. అతడు ఒడ్డునకు ఎక్కుతూ, తన తమ్ముడు అన్నింటికి తెగించి ఈ పడవను పట్టుకొని యుండడం చూచాడు. “గట్టిగా పట్టుకో! వదలిపెట్టకూ!” అంటూ అతడు కేకవేశాడు. ఇంకొకని కనుగొనడానికి తానెంతవేగంగా పరుగెత్తగలడో అంత వేగంగా పరుగెత్తాడు. పదినిమిషాల తరువాత అతడు తిరిగివచ్చాడు. తన తమ్ముని క్షేమంగా ఒడ్డునకు చేర్చగల పలువురిని తనతోవెంటబెట్టుకొని వచ్చాడు. అయితే ఆ బాలుని జాడ కన్పించలేదు. అతడు అలసి వేసారిపోయి కడకు ఆ పడవను విడిచిపెట్టాడు, ఎదుట వస్తువులు కన్పించని నీటిలో అతడు మునిగిపోయాడు.

అతడు విడిచిపెట్టడం నాశనానికే వచ్చింది. క్రైస్తవులు క్రీస్తును విడిచిపెట్టడం నశించిపోడానికే.

నీవు క్రీస్తులో ఉండకపోతే, ఆయన సన్నిహిత సహవాస అనుభవాన్ని నేడే

ప్రారంభించవచ్చు. ద్రాక్షావల్లికి తీగెవలె నీవూ క్రీస్తు సన్నిహితంగా బంధింపబడవచ్చు.

---

సూచన

[1]Rue Porter, *Christian Worker,* 10 January 1951.